## విలేకరులు కావలెను

**తేజ దినపత్రికకు**

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని

మల్యాల, కొడిమ్యాల, బోయినపల్లి ,

చిరుమామిడి, సుల్తానాబాద్

వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని..

ములుగు, భద్రాచలం, వైరా, ఖమ్మం, భూపాలపల్లి, కాటారం, వరంగల్,

మహబూబాద్, పరకాల మండలాలకు విలేకరులు కావలెను

**సెల్ 90006 88122**



# తెలంగాణ తేజ

○ ప్రాంతీయం

○ కరీంనగర్ ○ వరంగల్ ○ నిజామాబాద్

○ ఆదిలాబాద్ ○ ఖమ్మం ○ మెదక్

○ మహబూబ్‌నగర్ ○ నల్లగొండ

శనివారం 9-08-2025 పేజీలు : 8

Follow :www.telanganateja.com


# ప్రేమానుబంధానికి ప్రతీక..

- నేడు రక్షా బంధన్.. నూలు పౌర్ణమి
- యజ్ఞోపవీతం.. పరమ పవిత్రం..
- జిల్లా కేంద్రంలో మార్కండేయ శోభాయాత్రకు సర్వం సిద్ధం



**సిరిసిల్ల, ఆగస్టు 8 :** 'అమ్మ'లోని మొదటి అక్షరం.. 'నాన్న'లోని చివరి అక్షరం.. కలిపితే అన్న.... అమ్మలోని ప్రేమ, నాన్నలోని బాధ్యతలతో సోదరికి భరోసా తోడుగా నిలుస్తాడు. వారి ప్రేమానుబంధానికి, సోదర ప్రేమకు రక్షగా రాఖీ పండుగ నిలుస్తుంది. శ్రావణ పౌర్ణిమ రోజున జరుపుకునే రక్షాబంధన్ రంగురంగు దారాలతో అన్నాచెల్లెళ్లు.. అక్కాతమ్ముళ్ల మధ్య మమతానుబంధానికి ప్రతీకగా భావిస్తారు. ఒకప్పుడు రాఖీ పండుగ ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే వారు. క్రమేణా రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా మారి జాతీయ పండుగలాగా దేశంలోని అన్ని మారుమూల గ్రామాల్లో సైతం జరుపుకుంటున్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సోదరసోదరీ ఆత్మీయ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను జరుపుకుంటున్న వేళ జిల్లా కేంద్రంలో శ్రీ శివభక్త మార్కండేయ స్వామి శోభాయాత్రను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. నూలు పౌర్ణమి ఉత్సవాలను జరుపుకోనున్నారు. ఇందుకోసం ప్రధాన కూడళ్లను తోరణాలతో అలంకరించారు. కుటుంబంలోని కష్టసుఖాల్లో తోడుండే అన్నదమ్ములే కాకుండా నేస్తాలంతా సోదరులుగా ఆడపడుచులు రాఖీలు కట్టే వేళయింది. శనివారం రాఖీ పండుగ కావడంతో దూరంగా ఉండే సోదరుల ఇళ్లకు ముందే వెళ్లారు. ఈ పండుగ కోసం విభిన్న డిజైన్లలో ఉన్న రాఖీల కొనుగోళ్లతో సిరిసిల్ల మార్కెట్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా సందడిగా మారింది. మార్కెట్లో చిన్నారులకు స్పైడర్‌మ్యాన్, ఛోటా భీమ్, బెన్‌టెన్, డోరెమాన్, జెర్రీ, హనుమాన్ లాంటి వెరైటీ కార్టూన్లు, యువత కోసం ఫ్యాన్సీ స్టోన్స్ రాఖీలు వచ్చాయి. జిల్లా కేంద్రంలో రాఖీల కోసం ప్రత్యేకమైన దుకాణాలు కూడా వెలిశాయి. పశ్చిమ బెంగల్, గుజరాత్, మహారాష్ట్రల నుంచి వివిధ రకాల రాఖీలను తీసుకవచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. చిరువ్యాపారులు తోపుడు బండ్లపై రాఖీలను పెట్టుకొని కార్మిక వాడల్లో సైతం అమ్మకాలు సాగిస్తున్నారు. ఈసారి రాఖీలు అనేక డిజైన్లలో ఆకట్టుకుంటున్నాయి. రుద్రక్ష, స్టోన్ రాఖీలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. కుందన్‌ల మెరుపులు, జరీతోపాటు స్పంజ్‌తో తయారు చేసిన రాఖీలు మార్కెట్లోకి వచ్చాయి. పాతకాలంలో అతిపెద్దగా ఉండే రాఖీలు కట్టుకునే వారు. మళ్లీ ఆ ట్రెండ్ వచ్చింది.

## కల్వకంట్ల కుటుంబానికి
# రేవంత్ ఫీవర్: ఆది శ్రీను

**హైదరాబాద్, ఆగస్టు 7:** కల్వకుంట్ల కుటుంబానికి రేవంత్ రెడ్డి ఫీవర్ పట్టుకుందని.. రేవంత్ పేరు చెబితేనే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవితలకు చలి జ్వరంతో వణుకు పుడుతోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా పట్టుకుందని కేటీఆర్ అనడం హాస్యాస్పదంగా ఉందని.. అసలు రేవంత్‌కు ప్రజా సంక్షేమం గురించి ఆలోచించడానికే సమయం సరిపోవడం లేదని వ్యాఖ్యానించారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలంగాణ గజినీగా పరిణమించారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఈ డిసెంబరే కాదు.. ఇంకా పది డిసెంబరులు వచ్చినా తెలంగాణకు సీఎంగా రేవంతే ఉంటారని చెప్పారు. గాంధీభవన్‌లో చేపట్టిన ప్రజాప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముఖాముఖిలో ఆయన పాల్గొని ప్రజలు, కార్యకర్తల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు.



# సీఎం రమేశ్ నోరు అదుపులో పెట్టుకోవాలి

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనమని తప్పుడు ప్రచారం

### సీఎం రమేశ్‌పై ఠాణాలో బీఆర్ఎస్ నేత మన్నె ఫిర్యాదు

**హైదరాబాద్, ఆగస్టు 7:** ఏపీ ఎంపీ సీఎం రమేశ్‌పై బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో తిరగాలన్నా, మంచిగా ఉండాలన్నా, ఆయన తన నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతుందంటూ ఏపీ ఎంపీ సీఎం రమేశ్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మన్నె గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఎంపీ సీఎం రమేశ్‌పై శుక్రవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన సీఎం రమేశ్.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులకు భయపడి, మనుగడ కాపాడుకోవడానికే బీజేపీలో ఆశ్రయం పొందారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎప్పుడో వచ్చిన బెయిల్ సంగతి ఇప్పుడు చెబుతూ కేటీఆర్‌పై అవాకులు, చవాకులు పేలడం సీఎం రమేశ్‌కు తగదన్నారు.

## ముదిరాజులకు చట్ట సభలో ప్రాతినిధ్యం కల్పించాలి.

**శంకరపట్నం08ఆగస్టు (తెలంగాణ తేజ న్యూస్ )**



మండల కేంద్రం లో పండుగ సాయన్న జయంతి సందర్భంగా %జూంట% నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రఖ్యాతి గాంచిన ముదిరాజ్ బిడ్డ పండుగల సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు అలాగే బీసీ జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులకు చట్ట సభలో వారి గొంతుక వినిపించడానికి ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమని వచ్చే ఎన్నికలలో వారికి సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు ప్రజా సమస్యలపై నిరంతరం psf పోరాడుతుందని వారు వివరించారు.

## ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి ఎవ్వరికీ ఇబ్బందులు కలుగనీయం

**వాస్నాపురం కాలనీ,బతుకమ్మ కాలనీ సందర్శించి వారికి పూర్తి భరోసా కల్పించిన సుడా చైర్మన్**



**తేజ న్యూస్ (కరీంనగర్)**

మానేర్ డ్యామ్ కట్ట దగ్గర్లోని హస్నాపురం కాలనీ మరియు బతుకమ్మ కాలనీ ప్రాంతాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించి వాస్తవాలను వారికి తెలియజేసి వారికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రాజెక్టుల భద్రతకు సంబంధించి నిబంధనలు ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2021 సంవత్సరంలో డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ తీసుకురావడం వల్ల నిబంధనలు కఠినతరం చేశారని దానిలో భాగంగానే సెంట్రల్ వాటర్ కమిషన్ డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ ఏర్పాటు చేసి వారి ద్వారా పరిశీలన చేపించి 200 మీటర్ల లోపల నిర్మాణం చేసుకున్న వారికి ఇరిగేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందని ఇదేదో రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్,బిజెపి నాయకుల వైఖరి శవాల మీద పేలాలు ఏరుకున్నట్టున్నదని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.అన్నీ తెలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హైడ్రా,కాడ్రా అని బుల్డోజర్లు ఆపుతామని ఏదో జరిగిపోతున్నట్టు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.భూసేకరణ జరిగిన క్రమంలో ఆయా సర్వే నంబర్లలో మిగిలిన కొంత భూమికి ఎన్వోసి తీసుకొని భూసేకరణ జరిగిన భూమిని కూడా అమ్ముకున్న వారిని బయటకు లాగుతామని దానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకరించాలని నరేందర్ రెడ్డి అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎక్కడా అన్యాయం జరుగదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసినట్టు కాదనీ నియోజకవర్గానికి ఏడాదికి 3500 ఇండ్లిచ్చి పేదలను ఆదుకొనే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కొట్టె ప్రభాకర్ స్థానికులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత బంధన్ స్వచ్ఛ రాఖీ



**కోరుట్ల ఆగస్టు 08 ( తెలంగాణ తేజ )**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా ఈరోజు మున్సిపల్ కమిషనర్ రవీందర్ గారి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో కల్లూరు రోడ్ లో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మరియు మెప్మా సిబ్బంది తమ వంతు బాధ్యతగా పరిసర ప్రాంతాలలో ఉన్న దుకాణాలకు వెళ్లి దుకాణదారులకు రాఖీలు కట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలి అని వారికి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధిస్తామని వారిచే వాగ్దానాలు చేపించారు మరియు మున్సిపల్ కమిషన రవీందర్ గారి కి మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, డి. ఈ సురేష్ మరియు అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్ కి కూడా స్వచ్ఛ రాఖీ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ గారు మాట్లాడుతూ కోరుట్ల లో పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలి మరియు ప్రతి ఒక్క దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు లేనియెడల జరిమానాలు విధించబడతాయి అని తెలియజేయనైనది.

# గౌతమ్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్

**కోరుట్ల ఆగస్టు 08 ( తెలంగాణ తేజ )**

కోరుట్ల పట్టణంలోని స్థానిక గౌతమ్ హైస్కూల్ (ఇ.మీ) లో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ ఏం ఎ గఫార్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా మాక్ పోలింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నామినేషన్ దాఖలు చేయటం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం వంటి అంశాల మీద అవగాహన కల్పించారు. విద్యార్థిని, విద్యార్థులు ఓటర్లుగా ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు



బారులు తీరి మాక్ పోలింగ్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా పాఠశాలలో ఎన్నికల వాతావరణం తలపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏం ఎ గఫార్ ప్రెసిడెంట్, ఏం ఎ కిజర్, జాయింట్ సెక్రెటరీ అఫ్రోజ్, ప్రిన్సిపాల్ గోపి, క్రిస్టినా తదితరులు

## స్వర్ణకార సంఘ సాధారణ ఎన్నికల అధ్యక్షునిగ ఇందూరి ప్రసాద్

**కోరుట్ల ఆగస్టు 08 ( తెలంగాణ తేజ )**



కోరుట్ల పట్టణంలోని స్వర్ణకార సంఘం ఎన్నికల తుది ఫలితాలు ప్రకటించిన ఎలక్షన్స్ అధికారులు బాజోజి శ్రీనివాస్,తునికి సుధీర్,తునికి వేణు, మండలోజు రామచంద్రం, మండలోజు నరేందర్, మరియు స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు పబ్బోజి లక్ష్మీనారాయణ మండలాజు రవీందర్, అధ్యక్షులుగా లిఇందూరి ప్రసాద్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా శ్రీరాముల ప్రశాంత్‌లి ఎంపిక కావడం జరిగినది ఎన్నుకోబడిన అధ్యక్షుడు ఇందూరు ప్రసాద్ మాట్లాడుతూ సంఘం పట్ల నిబద్ధతతో సమాన్యా యంగా స్వర్ణకార కుల బంధువులకు ఎలాంటి ఆపదలు ఉన్నా అన్ని వేళల్లో మీ వెన్నంటి ఉంటానని చెప్పడం జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీరాముల ప్రశాంత్ మాట్లాడుతూ సంఘం పట్ల నియమ నిబంధనలకు అనుకూలంగా కట్టుబడి ఉంటానని. మమ్మల్ని అత్యధిక మెజారిటీతో గెలిపించిన స్వర్ణకార సంఘం కుల బాంధవులు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇట్టి ఎన్నికలకు మాకు అన్నివేళలా అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర నాయకులు, పబ్బోజి లక్ష్మీనారాయణ మండలోజు, రవీందర్ తునికి భాస్కర్, బెజ్జారపు శ్రీనివాస్, ఇందూరి సత్యం, శ్రీరాముల శ్రీనివాస్, గిన్నెల శ్రీకాంత్, బెజ్జారపు రాజు, వేగ్యారపు వెంకటాద్రి, వేగ్యారపు శ్రీరాములు ఇల్లెందుల శ్రీనివాస్, శ్రీపాద నర్సయ్య, బెజ్జారపు రంజిత్, మూడవ పెల్లి శ్రీనివాస్, మండలోజు సురేష్ మరియు స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటటానికి గుంతలు తవ్వస్తున్న ఎంపీడీవో

**వనమహోత్సవానికి ఏర్పాట్లు**

**- ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్**



**సింగరేణి తెలంగాణ తేజ**

కారేపల్లి మండలంలో వనమహోత్సవానికి ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం గేటుకారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బీ రోడ్డు ఇరువైపు తుప్పలను తొలగించి మొక్కలు నాటటానికి గుంతలు తవ్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వనమహోత్సవంలో ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలలో మొక్క నాటటానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. నాటిన మొక్కలు రక్షణకు ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. వనమహోత్సవంలో ప్రజలు పాల్గని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కోటేశ్వరావు, కార్యదర్శి పార్వతి, టీఏ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గన్నారు.

## కారేపల్లి మండలంలో ఘనంగా శ్రావణ శుక్రవారం మహాలక్ష్మి వ్రతం పూజలు.



**సింగరేణి తెలంగాణ తేజ**

కారేపల్లి మండలంలో శ్రావణ శుక్రవారం మహాలక్ష్మి వ్రత పూజలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా పురస్కరించుకొని పలువురు మహిళలు ఆలయాలతో పాటు, ఇళ్లలోనే శ్రావణమాస ప్రత్యేక పూజలు చేసుకున్నారు. శ్రీ లక్ష్మీ కటాక్షం కరుణించాలని కోరుకుంటూ పూజ వ్రతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇలానే పలువురు ప్రధాన పూజారులు, పలు ఆలయాలలో పాటు, గ్రామాలలో భక్తుల నివాస గృహాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఎంతో గ్రామాలలో సందడి నెలకొంది.

## వధువరులను ఆశీర్వదించిన టిజిపి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు

### వి ఆర్ ప్రమోటర్స్ డెవలపర్స్ సెల్స్ మేనేజర్



**తెలంగాణ తేజ ఆగస్ట్ - 08పెద్దపల్లి జిల్లా ప్రతినిధి** : నూతన వధువరులను తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జీ, తెలంగాణ సాంఘీక సంక్షేమ శాఖ మంథని బాలురు గురుకుల పాఠశాల మరియు కళాశాల పేరెంట్స్ కమిటి చైర్మన్, వి ఆర్ ప్రమోటర్స్ డెవలపర్స్ మంథని గంగాపురి సెల్స్ మేనేజర్ దార మధు సైట్ సూపర్ వైజర్ మిరాల సురేశ్ యాదవ్ కీర్తన వివాహానికి సుల్తానాబాద్ శ్రీ సాయిరామ్ గార్డెన్స్ లో హాజరై ఆశీర్వదించి బహుమతిని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా సహాయ కార్యదర్శి గుండేటి శ్రీనివాస్, డైరెక్టర్ సోల్లు రఘుపతి, మార్కెట్ లీడర్ బైరం రాజు లు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో "రక్షాబంధన్" వేడుకలు



**(తెలంగాణ తేజ రాయికల్ ఆగష్టు:08)** ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినిలు అందరూ సోదర భావంతో తమ తోటి విద్యార్థులకు "నాకు నీవు రక్ష, నీకు నేను రక్ష, మనమిద్దరం దేశానికి రక్ష" అంటూ రాఖీలు కట్టారు.పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ గారు మాట్లాడుతూ రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఙపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు .ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగి ంచిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,అప్సర్,షారు, రజిత, సంజన ,ఇందుజ ,శ్రీజ, స్రవంతి, మమత, మంజుల, మౌనిక, కవిత,లావణ్య, నిహారిక ,అనూష, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక పోలీస్ స్టేషన్లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు




**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**

అన్నా, చెల్లెళ్ల అనురాగానికి, అక్కా, తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) అని దుబ్బాక సీఐ పీ.శ్రీనివాస్ అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని, దుబ్బాక పోలీస్ సర్కిల్ కార్యాలయం, దుబ్బాక పోలీస్ స్టేషన్లో శుక్రవారం మహిళా పోలీస్ సిబ్బంది ముందస్తు రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా పోలీసులు సిఐ, ఎస్ఐ, ఇతర పోలీస్ సిబ్బంది చేతికి రాఖీలను కట్టి, వారికి మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనేది సోదర, సోదరీమణుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. రక్షాబంధన్ ను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే.కీర్తిరాజు, పలువురు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత గులాబీల సృష్టే

## గన్నేరువరం మండలంలో 70 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



తేజ (కరీంనగర్/గన్నేరువరం ఆగస్టు 08):- రైతులకు అవసర మైనంత మేరకు యూరియా బస్తాలను అంది ంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ అన్నారు. గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 70 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 18 లక్షల 73 వేల రూపాయల విలువగల చెక్కులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియాకు కొరత లేదని, అయినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరత ఉందంటూ దుష్ప్రచారం సాగిస్తున్నారని విమర్శించారు. ఆ పార్టీకి చెందిన వారే ఎరువుల దుకాణాల యజమానులను బెదిరింపులకు గురిచేస్తూ%బ% ఒక్కొక్కరు 30 /40 బస్తాలు చొప్పున తీసుకెళ్లి కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లు చెబుతున్నట్టుగా యూరియా కొరత లేదని, ఈ విషయంలో రైతులెవరు ఆందోళన చెందావద్దన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను అందజేస్తామని ఆయన తెలిపారు. నిరుపేదల వైద్యం ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తూ వారిని ఆదుకుంటుందని అన్నారు. నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు.ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే కవ్వంపల్లి చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, మాతంగి అనిల్, బొడ్డు సునిల్, బొడ్డు మల్లేశం, కొండాపూర్ శ్రీనివాస్, నర్సింహారెడ్డి,బుర్ర తిరుపతి గౌడ్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి



తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి, మిరుదొడ్డి మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఈరోజు దుబ్బాక %జూ=% క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి అర్హులైన 41 మంది లబ్ధిదారులకు రూ. 12.లక్షల 55 వేల 500 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతోందని శ్రీనివాస్ రెడ్డి గారు ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ సహాయ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పని చేస్తున్నామని ఆయన వెల్లడించారు..

# బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో రక్షాబంధన్ వేడుకలు

### జర్నలిస్టులకు రాఖీ కట్టి సోదరి భావాన్ని చాటిన ఎస్సై సౌజన్య





తెలంగాణ తేజ, బెజ్జంకి ఆగస్టు 8 సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పోలీస్ స్టేషన్ లో రక్షాబంధన్ వేడుకలను ఎస్సై సౌ జన్య ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సై సౌజన్య మాట్లాడుతూ అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు సోదరి భావాన్ని పెంపొందించేదే రాఖీ పౌర్ణమి అని,రాఖీ పౌర్ణాన్ని పురస్కరించుకొని, ముందస్తుగా రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో రక్షాబం ధన్ వేడుకలను ఎస్సై సౌజన్య నిర్వహించి,ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారధిగా నిలిచి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చే, జర్నలిస్టు సోదరులకు రక్షాబంధన్ సందర్భంగా ముం దస్తుగా శు భాకాంక్షలు తెలిపి రాఖీ కట్టి, సోదర భావాన్ని వ్యక్తం చేశారు. బెజ్జంకి మండల ప్రజల యోగక్షేమాల్లో పోలీస్ శాఖ నిర్వహించే ప్రతి కార్యక్రమానికి జర్నలిస్టులు తమకు అండగా నిలిచి బెజ్జంకి మండల ప్రజల రక్షణకు తమ వంతు సహాయ సహకారాలు అందిం చాలని జర్నలిస్టులను కోరారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఏ ఎస్సై శంకర్ రావు, పోలీస్ సిబ్బంది, బెజ్జంకి మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పథకాలతో ప్రతిపక్షాలు బెంబేలు అక్కసుతోనే విమర్శలు

### చెక్కుల పంపిణీలో నిప్పులు చెరిగిన కవ్వంపల్లి



తేజ తిమ్మాపూర్ (ఆగస్టు 08)'- గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరును చూసి ప్రతిపక్షాలు బెంబేలెత్తిపోతున్నాయని మానకొం డూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 148 మంది లబ్ధిదారులకు 42 లక్షల 17 వేల రూపాయల విలువ గల చెక్కుల తోపాటు మరో 18 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులనుఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు ఇప్పించలేని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం చూసి అక్కసుతోనే విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను కూడా మెచ్చుకోలేని కుసంస్కారులని తీవ్ర స్థాయిలో ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తమ వైఖరి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. ఎవరెన్ని విమర్శలు చేసినా పేదలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలను తమదైన పంథాలో అమలు చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గతంలో మాదిరిగా కాకుండా దరఖాస్తు చేసిన నిర్ణీత గడువులోగా సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందిస్తున్నామని సత్యనారాయణ చెప్పారు. గతంలో సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న వారు సహాయాల కోసం చాలా కాలం ఎదురుచూసి వచ్చేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితి కాకుండా సత్వరమే ఆర్థిక సహాయాలు అందజేస్తు న్నామని ఆయన వివరించారు. అంతేకాకుండా గత బీఆర్ఎస్ హయాంలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఆర్థిక సహాయం మంజూరు చేయిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మెనపల్లి శ్రీనివాసరావు, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,గోగూరి నరసింహారెడ్డి ,గొట్టిముక్కల సంపత్ రెడ్డి, బుదారపు శ్రీనివాస్,మాచర్ల అంజయ్య గౌడ్, పోలు రాము, రమేష్, ముప్పిడి సంపత్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, ఎలక రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆశిక్ పాషా, గుంట మల్లేశం, మార్క నరసయ్య, బండారుపల్లి లక్ష్మారెడ్డి, వరాల అనిల్, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

